ఇల్లంతకుంట: పొత్తూరు గ్రామంలో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల టౌన్: పట్టణంలోని విద్యానగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు

గంభీరావుపేట: తుర్కాషిపల్లెలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, నాయకులు

# కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం

- కారు గుర్తుకే ఓటేద్దాం
- వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించుకుందాం
- ఇంటింటా బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

సిరిసిల్ల రూరల్: అంకిరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు

*లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ.. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఓట్లు అభ్యర్థించాలని పిలుపునిచ్చారు.*

సిరిసిల్ల టౌన్, మే 5: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో ఆదివారం ఇంటింటికీ వెళ్లి వినోద్‌కుమార్‌కు ఓటేయాలని ప్రచారం చేశారు. అదేవిధంగా స్థానిక మున్సిపల్ వార్డులో కౌన్సిలర్లు, వార్డు కమిటీల అధ్యక్షులు ఓటు అభ్యర్థించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఉన్నారు.

### భారీ మెజార్టీతో అందిద్దాం: కొండూరి

గంభీరావుపేట, మే 5: ఉద్యమకారుడు, పని చేసే సత్తా ఉన్న నాయకుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకుందామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. తుర్కాషిపల్లె, మల్లారెడ్డిపేటలో ఆదివారం కొండూరి ఎన్నికల ప్రచారం చేశారు. అబద్ధపు హామీలతో ముందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీలను మాటలు నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, కమ్మరి రాజారాం, గంధ్యాడపు రాజు, వహీద్, ఎర్ర ఎల్లాగౌడ్, మహబూబ్‌అలీ, నవాజ్‌ఖాన్, అఫ్సర్ ఉన్నారు.

### కాంగ్రెస్, బీజేపీని నమ్మే పరిస్థితిలేదు: సిద్ధం వేణు

ఇల్లంతకుంట, మే 5: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. పొత్తూరులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం ఆయన ప్రచారం చేశారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేసే వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వినోద్‌కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్తా సైనికుల్లా పనిచేసి గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సేవలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నాచారు. ఇక్కడ మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కదురు శేఖర్, నాయకులు పట్నం శ్రీనివాస్, పరశురాములు, రవీందర్‌రెడ్డి, రవి, స్వామి, అంజి, నర్సయ్య, మల్లేశం, తిరుపతి ఉన్నారు.

### పెద్ద మనసుతో ఆశీర్వదించండి: చిక్కాల

సిరిసిల్ల రూరల్, మే 5: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను పెద్ద మనసుతో ఆశీర్వదించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండలం రాళ్లపేట, ఓబులాపూర్, అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలను పాల్పడుతున్నాయని ఆరోపించారు. అబద్ధాలు, అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి చేసిందేమీలేదని విమర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, నాయకులు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, కోడి అంతయ్య, పరశురాములు, దుర్గయ్య, నందగిరి నర్సయ్య, తిరుపతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ముత్యంరెడ్డి, కొత్త సంతోష్‌గౌడ్, సురేశ్, తదితరులు ఉన్నారు. అలాగే తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీ అంజయ్య, నాయకులు పడిగెల రాజు, మాట్ల మధు, వేణుగోపాల్‌రావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, బియ్యాల కొండల్‌రావు, జక్కుల రవీందర్, రాజు, శ్రీకాంత్, కురమ రాజయ్య, కుంటయ్య, అడ్డగట్ల భాస్కర్, విజయేందర్‌రెడ్డి, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, మంద కనకరాజుగౌడ్, గనప శివజ్యోతి, మదన్‌రెడ్డి, లింగం, డాక్టర్ రవి, కర్నె బాలయ్య, మోతే మహేశ్, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పాతూరి రాజిరెడ్డి, ఒగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పోచవేని సత్య, పోచవేని ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ జీల కిషన్‌యాదవ్, ఎరవెల్లి వెంకటరమణారావు, బాల రాజుగౌడ్, నేతలు ఇంటింటా ప్రచారం చేశారు.

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు, నాయకులు

### ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిపేట, మే 5: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు పందిళ్ల నాగరాణి, ఎన్గందుల అనసూయ, నాయకులు ఎడ్ల సందీప్, పందిల్ల పరశురాములు, గడ్డం వెంకటేశ్, అఫ్సరున్నీసా, గడ్డమీది లావణ్య, శ్యామ మంజుల, చందనం శివ, దొనుకుల కళ్యాణ్, ముష్కం పవన్ తదితరులు ఉన్నారు.

### వేములవాడలో..

వేములవాడ రూరల్, మే 5: వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీటీసీ ఆర్‌సీరావు, మండలాధ్యక్షుడు గొస్కుల రవి, నాయకులు పరశురాం, శ్రీనివాస్, ముత్తా మహేశ్, ఏశ తిరుపతి, మహేశ్, రాజు, శ్రీనివాస్, సతీశ్‌రెడ్డి, మధు ఉన్నారు.

వేములవాడ రూరల్: సంకెపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్: పెద్దూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## నేడు సిరిసిల్లలో కేటీఆర్ కార్నర్ మీటింగ్

రాజన్న సిరిసిల్ల, మే 5 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రచారం నిర్వహించనున్నారు. పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా సిరిసిల్ల పట్టణంలో ప్రచారం చేయనున్నారు. ఉదయం 8గంటలకు శాంతి నగర్ చౌరస్తా, 8.30గంటలకు గాంధీచౌక్, 9గంటలకు కొత్త బస్టాండ్ చౌరస్తాలోని కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్ని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి తెలిపారు. కార్యకర్తలంతా పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

## భాషా నైపుణ్యాన్ని పెంపొందించాలి

మాట్లాడుతున్న పోపా ప్రధాన కార్యదర్శి పున్నం చందర్

రాజన్న సిరిసిల్ల, మే 5 (నమస్తే తెలంగాణ): విద్యార్థుల్లో భాషా నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నం చందర్ పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల కోసం పట్టణంలోని కుసుమ రాజయ్య పాఠశాలలో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులను ఆదివారం పద్మశాలీ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ (పోపా) సభ్యుడు గాజుల ప్రతాప్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశాలీ సామాజిక వర్గంలోని పేద విద్యార్థుల కోసం శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెలరోజుల పాటు జరిగే శిక్షణకు 125 మంది విద్యార్థులు హాజరయ్యారని, వీరి కోసం పది మంది ఆంగ్ల బోధనలో నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎంఈవో రఘుపతి, సభ్యులు మచ్చ ఆనంద్, నాగుల శ్రీనివాస్, వాసాల హరిప్రసాద్, అంకారపు జ్ఞానోభా, ఆడెపు వేణు, బూర శ్రీనివాస్, చేరాల తిరుపతి, భూమేశ్, రవీందర్ ఉన్నారు.

## భారీ వృక్షం కూలి.. కార్లు ధ్వంసం

ఆలయ సమీపంలో చింతచెట్టు కూలి ధ్వంసమైన కార్లు

వేములవాడ, మే 5: రాజన్న ఆలయ సమీపంలోని వీఐపీ రోడ్డులో ఓ చింతచెట్టు ప్రమాదవశాత్తు కుప్పకూలడంతో అక్కడే పార్కింగ్ చేసిన మూడు కార్లు ధ్వంసమయ్యాయి. కాగా, అందులో ప్రధాని నరేంద్రమోదీ సభ పరిశీలనకు వచ్చిన డాగ్‌స్క్వాడ్ వాహనం ఉన్నది. ఘటన జరిగే సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. ఘటనాస్థలాన్ని ఆలయ ఈవో కృష్ణప్రసాద్ పరిశీలించి, చెట్టు కూలడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఘటన స్థలం వద్ద చెట్టును తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నేతలు

సభకు బైక్‌లపై తరలివెళ్తున్న ఎంపీపీ, నాయకులు

రుద్రంగి, మే 5: చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆదివారం రుద్రంగి మండలం నుంచి ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ నాయకులు కంటె రెడ్డి, గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేశ్, దుబ్బ రవి, గొల్లెం నర్సింగ్, కాదాసు లక్ష్మణ్, ఉప్పులూటి గణేశ్, నర్సయ్య, గంగారెడ్డి, ప్రశాంత్, నరేశ్, మోహన్, గంగాధర్, ప్రశాంత్, మోహన్, భూమయ్య ఉన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

రాజన్నకు కోడె మొక్కు చెల్లిస్తున్న కొండ దేవయ్య, నాయకులు

వేములవాడ, మే 5: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నామని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పేర్కొన్నారు. మున్నురుకాపు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం రాజన్నను దర్శించకొని కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం దేవయ్య మాట్లాడుతూ, కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తే కోడెమొక్కు చెల్లించుకుంటామని స్వామివారి వేడుకున్నట్లు తెలిపారు. అనుకున్న విధంగా కార్పొరేషన్ ఏర్పాటు కావడంతో కమిటీ సభ్యులతో కలిసి రాజన్నను దర్శించుకున్నట్లు తెలిపారు. ఇక్కడ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఫోరం కన్వీనర్ రవికుమార్, బండి సంజీవ్, కమిటీ సభ్యులు, జిల్లా సభ్యులు, తదితరులు ఉన్నారు..

## యువకుడి బలవన్మరణం

లవన్ కుమార్ (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, మే 5: కుటుంబ కలహాలతో చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. బొప్పాపూర్‌కు చెందిన ఆకుల ఆంజనేయులు–వనజ దంపతులకు ఇద్దరు కొడుకులు మణికంఠ, లవన్‌కుమార్(24) ఉన్నారు. గొల్లపల్లిలో టిఫిన్ సెంటర్ నడుపుతూ కుటుంబాన్ని పోషించిన ఆంజనేయులు, కరోనా సమయం లో మృతి చెందాడు. ఈ క్రమంలో మణికం ఠ బతుకుదెరువు నిమిత్తం మలేషియా వెళ్లాడు. చిన్న కుమారుడు లవన్‌కుమార్ ఎంబీ ఏ వరకు చదివి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలో గొడవ జరుగడంతో నెల క్రితం ఇంట్లోంచి వెళ్లిపోయాడు. శనివా రం బొప్పాపూర్‌లోని జక్కుల చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం పశువుల కాపరులకు మృతదే హం కనిపించగా, కుటుంబ సభ్యులకు సమాచారం అం దించారు. కొడుకు మృతదేహం చూసిన తల్లి గుండెలవిసేలా రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ ఘటనపై పోలీసులు వివరాలు సేకరించారు.

## తండ్రిపై కొడుకు దాడి

వేములవాడ, మే 5: కొడుకు దాడి చేయడంతో తండ్రికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని రెండో బైపాస్‌లో ఆదివారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని నాంపెల్లికి చెందిన ఉప్పుల రమేశ్ కొంత కాలంలో భార్యాపిల్లలకు దూరంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో రమేశ్ మరొకరిని పెండ్లి చేసుకోవడంతో కొడుకు మహేశ్ తండ్రిపై కోపం పెంచుకున్నాడు. ఆదివారం రెండో బైపాస్ రహదారిలో వెనుక నుంచి రాడ్‌తో దాడి చేయడంతో రమేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి వేములవాడ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమం

సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకుడు రామ్మోహన్, రమాకాంతారావు

- జేఏసీ నాయకుడు బొల్లి రామ్మోహన్

సిరిసిల్ల టౌన్, మే 5: రాజన్న సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమం మొదలవుతుందని జేఏసీ నాయకుడు బొల్లి రామ్మోహన్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జిల్లాలను పునఃపరిశీలిస్తామని మాట్లాడారని గుర్తుచేశారు. దీనికి అనుగుణంగా జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యంలో భాగంగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిందన్నారు. తద్వారా జిల్లా స్థాయి అధికారులు సామాన్య ప్రజల సమస్యలు తెలుసుకునే వెసలుబాటు కలిగిందన్నారు. జిల్లాలను తొలగిస్తామన్న వ్యాఖ్యలను ఈ ప్రాంత ప్రజలెవరూ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ప్రజలందరి ఉద్యమకాంక్షతో గత ప్రభుత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లాను సాధించుకున్నామని తెలిపారు. జిల్లాలను పునఃపరిశీలిస్తామన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లాలో కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. రమాకాంతారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం సిరిసిల్ల జిల్లాను ఏర్పాటు చేసి, ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించిందన్నారు. ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ జిల్లా రద్దు నిర్ణయాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ నాయకుడు బుస్స వేణు మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరి పోరాటంతో నాటి ప్రభుత్వం జిల్లాను ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం జిల్లాను తొలగిస్తే మరో ఉద్యమానికి సిద్ధమన్నారు. సమావేశంలో లింగంపల్లి సత్యనారాయణ, గడ్డం లత, సత్తార్, సోమిశెట్టి దశరథం, దార్ల సందీప్, కంసాల మల్లేశం, మల్లేశ్‌యాద్, గడ్డం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులను సంరక్షించాలి

కోనరావుపేట, మే 5: వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేశ్‌నాయక్ కోరారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల దాహార్తి కోసం నీటితొట్టీలను ఏర్పాటు చేసి వాటిలో నీళ్లు నింపకపోవడంతో సరికాదన్నారు. మండు టెండల్లో జీవాలు విలవిలాడుతున్నాయని, అధికారులు స్పందించి నీటితొట్టీల్లో నీటిని ఏర్పాటు చేయాలని కోరారు.

# మార్పంటే ఉన్నయి బంద్ పెట్టుడేనా..?

- చందుర్తి ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

చందుర్తి, మే 5: 'కాంగ్రెసోళ్లు వచ్చి మార్పు.. మార్పు అని చెబితే ప్రజలు ఆశపడి ఓట్లేసిండ్రు. ఇప్పుడేమైంది..? కరెంటు కష్టాలు వచ్చినయి. మంచి నీళ్ల కష్టాలు వచ్చినయి. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా. ఉన్నయి బంద్ పెట్టి ప్రజలను సంతోషం నుచి కష్టాల్లోకి నెట్టడమేనా..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మెడలు వంచి అడగాలంటే ప్రజలు ఈ నెల 13న బీఆర్ఎస్‌కు ఓటేసి, వినోదన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహరావు అధ్యక్షతన జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బీ వినోద్‌కుమార్‌తో కలిసి హాజరయ్యారు. ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఆరుగ్యారంటీలు, పదమూడు హామీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రాసిచ్చిన బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయన్నారు. తిరగబడుతున్న జనాన్ని చూసి, ఎవరు ఓట్లేసేటట్టు లేరని భయంతో రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెడుతున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి వేములవాడ రానందునే మా రాజన్న బతికిపోయాడన్నారు. కార్యక్రమంలో ఇక్కడ ఎన్నికల ఇన్‌చార్జి గూడూరి ప్రవీణ్, జడ్పీచైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీపీలు బైరగోని లావణ్య, గంగం స్వరూప, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీఎన్ రావు, ఏనుగు మనోహర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, సెస్ డైరెక్టర్లు తిరుపతి,శ్రీనివాసరావు, ఫ్యాక్స్ చైర్మన్లు కిషన్ రావు, శ్రీనివాస్ మాజీ ఎంపీపీ పెంటయ్య, అనిల్ రావు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, కమలాకర్ ఆనందం రవి ఉన్నారు.

సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు

### కొట్లాడేది గులాబీ జెండా ఒక్కటే..

అభివృద్ధి కావాలా..? విధ్వంసం కావాలా..? ప్రజలు ఆలోచన చేయాలి. నన్ను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత యువత కోసం స్కిల్ డెవలప్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయిస్తా. పార్లమెంట్లో కొట్లాడేది గులాబీ జెండా ఒక్కటేని గుర్తుపెట్టుకోవాలి. ఎంపీగా ఎన్నికైన వ్యక్తికి ప్రజా సమస్యలపై అవగాహన ఉండాలి. మోడీ పదేండ్ల పాలనలో ప్రజా సమస్యలపై ప్రధానిని నేను కలిసినన్ని సార్లు బండి సంజయ్ ఏనాడూ కాలువలేదు. కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లా పరిషత్ మీటింగులన్నింటికీ హాజరైన. కానీ బండి సంజయ్ ఏనాడూ వెళ్లలేదు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కల కొత్తపల్లి– మనోహరాబాద్ రైల్వే లైన్‌ను సాధించి, పనులు పూర్తి చేయించా.

**- బీ వినోద్ కుమార్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి**

మాట్లాడుతున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

### మోసపోతే గోసపడుతం..

రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చింది. కష్టాలు తెచ్చింది. హామీలన్నింటికీ ఎగనామం పెట్టింది. మళ్లీ మోసపోతే గోసపడుతుం. గత ప్రభుత్వం సాగు, తాగునీటిని పుష్కలంగా అందించి మెట్ట ప్రాంతమైన చందుర్తి మండలాన్ని సస్యశామలం చేస్తే కాంగ్రెస్ వచ్చి కరెంటు కోతలతో తాగు, సాగు నీటి కష్టాలు తెచ్చింది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువే.

**- చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి**

# సొంతగూటికి మాజీ సర్పంచ్

- మాజీ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- వినోద్‌కుమార్ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని పిలుపు

ఇల్లంతకుంట, మే 5: మాజీ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కిష్టారావుపల్లి మాజీ సర్పంచ్ ముస్కు మల్లయ్య ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. నాలుగు రోజుల క్రితం ఆయన బీజేపీలో చేరారు. బీఆర్ఎస్‌ను వీడి ఉండలేమని గ్రహించి, తిరిగి ఆదివారం సిద్దిపేటలో హరీశ్‌రావు సమక్షంలో గులాబీతీర్థం పుచ్చుకున్నారు. వినోద్‌కుమార్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, గూడూరి ప్రవీణ్, చీర్లవంచ మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, నాయకులు జక్కుల నాగరాజు ఉన్నారు.

ఇల్లంతకుంట/చందుర్తి: హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మాజీ సర్పంచ్ మల్లయ్య

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

చందుర్తి, మే 5: రామారావుపల్లె గ్రామానికి చెందిన బీజేపీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు బట్టు రామరాజు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో తన అనుచరులతో కలిసి మాజీ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో గులబీ కండువా కప్పుకొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.